


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 81 | శనివారం 22-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..



# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

## ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు

## నాబాదర్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి21:** మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ ఛైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు.

**హైదరాబాద్,మార్చి21:** మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ ఛైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు.

స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

## వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్

## ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ



**న్యూఢిల్లీ,మార్చి21:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు.

**న్యూఢిల్లీ,మార్చి21:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.

# తెలంగాణలో వడగళ్ల వానలు

### వాతావరణ కేంద్రం హెచ్చరిక

### పలు జిల్లాల్లో వడగళ్ల వానలు

**హైదరాబాద్,మార్చి21:** తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది.

# మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల



**న్యూఢిల్లీ,మార్చి21:** మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్ లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో.. నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇక, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు.

# మధ్య రాత్రి మట్టి దందా..



4 లో..

- తెల్లవారి ఆమట్టిని చూసి చూడనట్లు నిద్ర నటిస్తున్న అధికారులు
- ఒక్కో ట్రాక్టర్ మట్టికు 1000/-
- ఎన్ని చేతులకు మ్యా మ్యాలు ముడితే మాత్రం సమాన్యులకు అందని మట్టి ధర పై జనం శాపనార్థాలు
- బిల్డర్స్ పై అధికారుల స్పష్టత పై పలు అనుమానాలు
- రైల్వే ట్రాక్ సమీప భూముల్లోవిచ్చల విడిగా మట్టి తో నింపాశారు
- గతం లో పడువలు, టైర్ల తో జనాన్ని దాటించిన వాగులు వంకలను అడ్డు అదుపు భయం లేకుండా మట్టి తో నింపేశారు
- రేపు వర్షాలు, ఫ్లడ్స్ వస్తే పట్టణం పైకి నీరు వస్తుందనే భయం లో పట్టణ ప్రజలు
- ప్రకృతి వనరులు బడా బాబులకేనా.
- అధికారుల నియంత్రణపై పౌర సమాజం సర్వత్రా ఆసక్తి కరమైన చర్చోపచర్చలు

"గత ప్రభుత్వం లో వ్యవసాయ భూములు వెంచర్ లుగా మారాయి, మానుకోట చుట్టూ సుమారు 7కిలోమీటర్ల దూరం వరకు పంట పొలాలు డోజెర్స్, జేసీబీ, ట్రాక్టర్ ఇత్యాది సరళ యంత్రాల ఉపయోగం తో గుట్టలు ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములను ఓపెన్ కాస్ట్ చేసారు, విచ్చల విడిగా మట్టిని వండలాది వ్యవసాయ భూమి ఎకరాల్లో చదును చేసారు. ఫలితంగా, మానుకోట చుట్టూ ముఖ్యంగా అందమైన బేతోలు ఎర్ర గుట్టలు కతం పట్టించారు, గుట్టల్లో ఉన్న జీవ వైవిద్యం వినాశనానికి గురి అయ్యింది, ఆ గుట్టల ఎర్ర మట్టి తో బేతోలు చుట్టూ ఉన్న చెరువులు ఎన్ హెచ్ 365 ఫ్రంట్ లైన్ వ్యవసాయ భూముల్లో నింపారు ఆకాశాన్ని అంటుకున్న ఆ గుట్టలు సర్వనాశనం అయ్యాయి ఇదంతా బడా బాబులకు వ్యవస్తికృత నేరంగా శరా మామూలు అయ్యింది. అయితే అప్పటి బిఆర్ ఎస్ ప్రభుత్వం ఆడింది ఆట పాడింది పాటగా నడిచింది అనే అపవాదు మూట గట్టుకుందిఅధికారుల కనుసన్నల్లో పర్యావరణం కతం పై పలు అనుమానాలు తావిస్తోంది"

# ఆడపిల్లలను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లలను చదివించండి : ఎస్సై కుశ కుమార్**

**బేటి బచావో -బేటి పడావో,మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై బాలికలకు అవగాహన సదస్సు**

**షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా - షీ టీమ్ ఎస్సై సునంద**

**బాలికల చదువు సమాజానికి వెలుగు - జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ మహేశ్వరీ**

**విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలి - మోటివేషన్ స్పీకర్ కాశీం**

**గర్భస్థ శిశువు నుంచే బాలికలకు కష్టాలు - మహిళా సాధికారత స్పెషలిస్ట్ అరుణ**






**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ**
ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లలను చదివించండి అన్న నినాదంతో ప్రజలను చైతన్య వంతులను చేయాల్సిన అవసరం ఉందని ఎస్సై కుశ కుమార్ అన్నారు. శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, కళాశాలలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల అనుసారం జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో "బేటి బచావో" "బేటి పడావో,మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించి ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా కొత్తగూడ మండల ఎస్సై కుశ కుమార్,షీ టీమ్ ఎస్సై సునంద, మహిళా సాధికారత కో ఆర్డినేటర్ మహేశ్వరీ,అరుణ లు పాల్గొని ఈ సందర్భంగా ఎస్సై కుశ కుమార్ మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలు మనుగడ సాగాలంటే ప్రతి ఇంటా ఆడపిల్లల్ని పుట్టనిద్దామని, వారిని ఎదగనిద్దామని, మంచి చదువును చదవనివ్వాలని మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, తన కాళ్లపై తను నిలబడి అందరికీ ఆదర్శంగా ఉండాలని ముందుగా బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లలపై వివక్షను రూపుమాపాలన్నారు. ఆకతాయిల రక్షించుకునేందుకు స్వీయరక్షణలో మెళకువలను నేర్చుకోవాలన్నారు.

**షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా - షీ టీమ్ ఎస్సై సునంద**
మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని అలాగే పని ప్రదేశాల్లో లైంగిక వేధి%శీ%పులకు ఎవరైనా పాల్పడితే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సమస్యలను చెప్పుకున్నప్పుడే మరింత భద్రత కల్పించగలుగుతామని అన్నారు. చదివే విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా విద్యకు దగ్గరగా ఉండి తమ లక్ష్యాలను చేరుకోవాలని, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని,మహిళలు, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్దని, మొబైల్ గేమ్ లకు దూరంగా ఉండాలని తాత్కాలిక ఆనందం కోసం ప్రలోభాలకు ఆకర్షణలకు గురై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.ఉన్నత లక్ష్యంతో కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే సమాచారాన్ని డయల్ 100 కి ఫోన్ చేయాలని కోరారు.

**బాలికల చదువు సమాజానికి వెలుగు - జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ మహేశ్వరీ**
బాలికల చదువు సమాజానికి వెలుగని, సమాజంలో స్త్రీ పురుష అసమానతలు తగ్గాలని బాల్య వివాహాలు అరికట్టడంలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు వారి తల్లిదండ్రులు పూర్తి బాధ్యతతో పాటు ప్రోత్సహించాలన్నారు. బాల్యం చాలా అపురూపం, అమూల్యం వారిని ఆడే వయసులో ఆడనివ్వాలి పాడే వయసులో పాడనివ్వాలి, ఎదిగే వయసులో ఎదగనివ్వాలని ఆ విధంగా ఉంటే బాల్య దశకు సార్ధకత ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరు పిల్లలను లింగ వివక్షత చూపకుండా పెంచాలన్నారు. పిల్లలను తల్లిదండ్రు లు కనీసం డిగ్రీ వరకు చదివించి విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించాలంటూ ఆడపిల్లల ప్రాముఖ్యత ఎందుకు తగ్గుతుందంటే చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయడం ద్వారా భృణ హత్యలకు పాల్పడడం ద్వారా అఘాయిత్యాల వల్ల ఆడపిల్లలు, పసిపిల్లల మరణాలలు ఎక్కువైతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.

**విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలి - మోటివేషన్ స్పీకర్ కాశీం**
విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఏ రంగంలోకి వెళ్లాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలని చెప్పారు. ఏ కోర్సు చదవాలో నిర్ణ యం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించా రు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, అందుకు ప్రణాళికాబద్ధంగా చది వి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం డీఈవో రవీందర్ మాట్లాడుతూ ప దో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను ముందు నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళు న్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సమష్టి కృషితో పదో తరగతి విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు.

**గర్భస్థ శిశువు నుంచే బాలికలకు కష్టాలు - మహిళా సాధికారత స్పెషలిస్ట్ అరుణ**
భారత్ లో బాలికలకు బలవంతంగా వివాహాలు చేస్తున్నారు. బాలికల విద్యా ప్రమాణాలు ఎక్కడైతే పెరుగుతాయో ఆయా సమాజాలలో మహిళల హోదా, గౌరవం మెరుగుపడుతుంది. అయితే మన దేశంలో గర్భస్థ శిశువు నుంచే బాలికలకు కష్టాలు ప్రారంభమవుతున్నాయి. పిండ దశలోనే వారిని చిదిమేస్తున్నారు. చదువుకోవాలన్నా, ఉద్యోగాలు చేయాలన్నా అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. వరకట్నం పేరుతో గృహ హింసలకు గురి చేస్తూ, హత్యలు సైతం చేస్తున్నారు. భారతీయ సమాజంలో వేళ్లూనికొని వున్న పురుషస్వామ్య సంస్కృతి మహిళల అణచివేతకు కారణం అవుతోంది. వీటన్నింటికి విద్య లేకపోవడం కీలక కారణం. బాలికలకు విద్య, వైద్య, పోషకాహారం, న్యాయం, సంరక్షణ వంటి కనీస హక్కులు అందడం లేదు. కనీసం వాటి గురించి అవగాహనే ఉండటం లేదు.
దేశంలో ఇప్పటికీ పేద కుటుంబాల్లో తల్లిదండ్రుల వలసలు జరుగుతున్నాయి. దీంతో ఇంటి పని కారణంగా బాలికలు బడి మానేస్తున్నారు. ఇప్పటికీ ఆడపిల్ల చదువులకు పెట్టుబడి పెట్టడం అనవసరమైన ఖర్చు అనే ధోరణి ఉంటోంది. ఈ ధోరణే వారి చదువుకు, ఎదుగుదలకు ఆటంకంగా మారింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్ల చదువు అంతంత మాత్రంగానే ఉంది. చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయడం, తమ సంతానంలో ఆడ, మగ వివక్ష పాటించడం, చదువుపై ఆసక్తి ఉన్నా పేదరికం వల్ల ఉన్నత విద్య పొందలేకపోవడం. విద్యాసంస్థలలో చదువు కొనసాగిస్తున్న వారికి భద్రత కరువు. ఆడపిల్లలపై అఘాయిత్యాలు, పైశాచిక దాడులు పెరిగిపోవడం వంటివన్నీ వారిని చదువులకు దూరం చేస్తున్నాయిని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కల్పన, కానిస్టేబుల్ లు భరత్, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

## హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు



**హైదరాబాద్,మార్చి21:**
బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితవు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు.

# ఇల్లందులో మహిళా సమన్వయ సమితి సమావేశం

**తొలిసమయం, ఇల్లందు. మార్చి, 21**



లోకమాత అహల్య బాయి హోల్కర్ త్రిశతాబ్ది ఉత్సవాలలో భాగంగా మహిళా సమన్వయ సమితి సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు జగదాంబ సెంటర్ రెండవ నెంబర్ బస్తి 8వ వార్డులో ఉన్న శ్రీ రామాలయం లో మహిళలతో సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ సంయోజిక జ్యోతిర్మయి అహల్య బాయి హోల్కర్ గారి జీవితం లో ఆమె ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని తన రాజ్యంలోని ప్రజలను కన్నతల్లిలా ఆదరిస్తూ రాజ్యాన్ని పాలిస్తూ ధర్మరక్షణలో కాశి, సోమనాథ్ ఇలా ఎన్నో దేవాలయాలను పునరుద్ధరణ( జీర్ణోద్ధరణ) చేశారని ఎంతోమంది స్త్రీలకు ఆదర్శంగా నిలిచారని వారిని చూసి ప్రతి మహిళ కుటుంబంతో పాటు ధర్మ రక్షణకు కూడా పని చేయవలసిన అవసరం ఉంది అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంయోజిక మేడూరి సూర్యకుమారి, సహ సంయోజిక పిల్లి ప్రసూన రాణి, విజయలక్ష్మి విజయ సరిత సౌజన్య అనేక మంది మహిళలు పాల్గొన్నారు.

# ఉచితంగా ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఎం డిమాండ్

**అవసరమైతే జర్నలిస్టు లతో కలిసి స్థలాన్ని ఆక్రమిస్తం**

**జర్నలిస్టుల నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన సిపిఎం**




**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 21 :**
జర్నలిస్టులకు ఎటువంటి షరతులు లేకుండా పూర్తిగా ఉచితంగానే ఇండ్ల స్థలం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఓ వైపు కార్పొరేట్ సంస్థలకు ఉచితంగా వేలాది ఎకరాలు ఇస్తున్న క్రమంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే పాత్రికేయులు తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ ఇలా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేయడం దురదృష్టకరం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ఈ రోజు న్యాయమైన డిమాండు కోరుతుంటే పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేని పక్షంలో జర్నలిస్టులతో కలిసి స్థలాన్ని అక్రమిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో జర్నలిస్టులు చేపట్టబోయే ప్రతీ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వారిలో పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా నాయకులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు ప్రశాంతం



**తొర్రూరు తొలి సమయం మార్చి 21**
తొర్రూరు మండల కేంద్రంలో ఎస్ఎస్సి ఎగ్జామ్స్ రాయడానికి వచ్చిన విద్యార్థులు పరీక్ష సెంటర్ కు అరగంట ముందే వచ్చిన విద్యార్థిని విద్యార్థులు సంవత్సరం మొత్తం కష్టపడి చదివి వారి ప్రతిభను వెలబరిచే రోజు వచ్చేసిందంటూ విద్యార్థిని విద్యార్థులు వాపోయారు మిగతా ఎగ్జామ్స్ కూడా కష్టపడి చదివి మొదటి ర్యాంకు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు

# ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ దావత్

**తొలి సమయం రాయపర్తి మార్చి 21**



రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో..రంజాన్ పండుగ ఉపవాస దిక్ష లు సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులకు %వా==% ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ - ఇ - ఇఫ్తార్" ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమన్ని ప్రారంభించిన %వా==% ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి మరియు రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ కద్ర రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, ఫౌండేషన్ ప్రతినిధులు లిగజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ %ూాజూ% డైరెక్టర్ గబ్బేట యాకయ్య స్థానిక నాయకులు లిదేశబోయిన ఉపేందర్, కొమ్ము రాజు, నేరెళ్ల మహేష్, షేరజ్ పాషా, ఎండీ ఇబ్రహీం, పూస కుమార్, నేరెళ్ల రాములు, కొమ్ము కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే నడిరోడ్డుపై ఎస్సై హత్య...



**తొలి సమయం హైదరాబాద్ మార్చి 21:**
చెన్నైలో కొందరు దుండగులు పట్టపగలు నడిరోడ్డుపై ఓ..ఎస్ఐ ని దారుణంగా హత్య చేశారు. వేటకొడవళ్లతో తలపై పలుమార్లు నరికి కిరాతకంగా చంపారు.ఆ...హత్యకు సంబంధించిన వీడియో వైరల్ గా మారడంతోఅది చూసిన వారు దిగ్భ్రాంతికి గురవుతున్నారు. పోలీస్ అధికారికే రక్షణ లేకుండా పోతే... మరి సామాన్యుల పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. ఈ.. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి... జాకీర్ హుస్సేన్ (57) గతంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి భద్రతా విభాగంలో ఎస్ఐగా పనిచేశాడు. రంజాన్ ఉపవాస దీక్షలో భాగంగా దర్గాకు వెళ్ళి ఇంటికి తిరిగి వెళ్తున్నాడు. అదే సమయంలో కొందరు వ్యక్తులు బైక్ పై వచ్చి జాకీర్ హుస్సేన్ కారును అడ్డుకున్నారు. తేరుకునేంతలోనే వేటకొడవళ్లతో జాకిర్ హుస్సేన్ పై దాడి చేసి అతి కిరాతకంగా హత్య చేశారు. వారి నుంచి తప్పించుకుని, ప్రాణాలు కాపాడుకునేందుకు జాకీర్ హుస్సేన్ ఎంత ప్రయత్నించినా ప్రాణాలు నిలవలేదు. అతడు కారులో ఉండగానే కత్తులతో దాడి చేసి పరారయ్యారు.

**స్థలం వివాదమే హత్యకు కారణం...**
నడి రోడ్డుపై హత్య జరగడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరునల్వేలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ హత్య ఒక స్థలం వివాదం కారణంగా జరిగినట్లు తెలుస్తోంది. తొట్టిపాళం మెయిన్ రోడ్డులో 36 సెంట్ల భూమికి సంబంధించి జాకీర్ హుస్సేన్ కు అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తికి ఇది వరకే పాత గొడవలు ఉన్నట్లు తెలుస్తోంది.ఇదే విషయంలో ఈ ఇద్దరూ ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకున్నారని సమాచారం. ఆ.. క్రమంలోనే జాకీర్ హుస్సేన్ ను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ హత్య చేసిన తర్వాత నిందితులలో అక్బర్ బాషా, తవఫీక్ అనే ఇద్దరు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం...

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు నాయక్**



**తొలి సమయం దంతాలపల్లి మార్చి 21**
దంతాలపల్లి మండల కేంద్రంలో గల రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వ అధికారులు స్పెషల్ ఆఫీసర్ డీఎఫ్ఓ. వీరన్న మరియు ఏఎంసి వైస్ చైర్మన్ తొర్రూర్ గూగులోత్ భట్టు నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో.ఎమ్మార్వో. జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి లింగారెడ్డి. మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్. మండల నాయకులు. పోన్నెటి బాలాజీ. బొడ్డుపల్లి వెంకన్న. ఎల్లు శ్రీనివాస్ రెడ్డి. వెలిశాల శంకర్. చర్లపెల్లి శ్రావణ్. నరేష్. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపోటములు సహజం : టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**తొలిసమయం, పాల్వంచ మార్చి 21 :**
పాల్వంచ భద్రాద్రి జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం, పాల్వంచ మండలం కేంద్రంలో దంతెలబోర గ్రామ పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో 5 మండలాల వాలీబాల్ టోర్నమెంట్ సీజన్ 2 నిర్వహిస్తున్నారు. ఈ మండల స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ పోటీలకు ముఖ్య అతిధిగా హాజరైన టీపీసీసీ హాజరై నాగా సీతారాములు మొదటి రోజు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతకు సత్సంబంధాలు మెరుగుపర్చలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీలలో క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబరుస్తూ జిల్లా, జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతా యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని, ఏఆటలోనైనా గెలుపు, ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలన్నారు. ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండలని అపుడే విజయం తమ చెంతకి చేరితుందని అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా నైపుణ్యాభివృద్ధి చేసుకొని క్రీడలపై దృష్టి సారించాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున పోటీలను నిర్వహిస్తున్న వారిని అభినందించారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కొత్తగూడెం పట్టణ ఓబిసి అధ్యక్షులు జయప్రకాష్, ఓబీసీ నాయకులు బొబ్బల వెంకట యాదవ్ ,బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్, రవికుమార్, సాయి చందు, స్థానిక నాయకులు కోంద్రు ప్రసాద్, పాలెబోయిన నాగరాజు, శ్రీలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగుల ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్**

**తొలి సమయం దంతాలపల్లి మార్చ్ 21**




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్ తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం లో ఆర్థిక సహాయం ప్రతి లబ్ధిదారులు 1 లక్ష నుండి 4 లక్షల వరకు ఆర్థిక సాయం అందించబడుతుంది. ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 80 శాతం. బీసీలకు 60% శాతం రాయితీ తో రుణాలు అందుతాయని దరఖాస్తు ప్రక్రియ మార్చి 17 నుండి ఆన్లైన్ ద్వారా స్వీకరించ పడుతున్నాయని, దరఖాస్తు చివరి తేదీ ఏప్రిల్ 5వ తారీఖు ఉంటుందిని తెలిపారు. ఎంపిక ప్రక్రియ మే 6 నుండి మే 31 వరకు దరఖాస్తు పరిశీలన జరుగుతుంది. ఎంపిక చేయబడిన వారికి జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారి మంజూరు పత్రాలను అందజేస్తారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లక్ష్యం యువత యువకులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన అని మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్ తెలిపారు.

# భారత దేశం గొప్ప మహా మెదడును కోల్పోయింది

**పి డి యస్ యూ, పి వై ఎల్**




**తొలిసమయం, ఇల్లందు. మార్చి 21.**
భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ అన్నారు.పి డి యస్ యూ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు పట్టణంలో పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంపాటి పృథ్వీ, వాంకుడోత్ అజయ్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు మంగయ్య, పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.సాయి, పార్థసారథి,పట్టణ కోశాధికారి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కడతేరిన కూలి బ్రతుకు



**తొలి సమయం,మహబూబాబాద్ మార్చి 21:**
వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను లారీ ఢీకొన్న సంఘటనలో చర్లపాలెం గ్రామానికి చెందిన గూడెల్లి అరుణ(38)మృతి చెందగా ఐదుగురికి స్వల్ప గాయాలు,మరో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం శివారు వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు మండలం చర్లపాలెం వైపు నుండి మరిపెడ వైపు మిర్చి ఏరడానికి కూలీలను తీసుకువెళ్తున్న ఆటోను నర్సింహులపేట మండలం పెద్దనాగారం శివారు ఇటుక బట్టీల దగ్గర గుర్తుతెలియని లారీ స్వల్పంగా ఢీకొనడంతో అదుపుతప్పి పల్టీలు కొట్టింది.. గాయాలైన వారిని స్థానిక పోలీసులు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు కారణమై ఆపకుండా వెళ్లిన లారీ ఆచూకీ కోసం పోలీసులు అన్వేషణలో ఉన్నారు.

# సమాజ అంతరాలు తొలగడానికి కమ్యూనిజమే మార్గమని నమ్మిన భగత్ సింగ్ : సిపిఎం

తొలిసమయం, ఇల్లందు. మార్చి, 21.
ఈ సమాజం లో అంతరాలు తొలగిపోవాలంటే కమ్యూనిజమే అంతిమ మార్గమని నమ్మిన విప్లవకారుడు షాహిద్ భగత్ సింగ్ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు అన్నారు.సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్,సుఖ్ దేవ్,రాజగురు ల వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ లౌకిక సందేశ్ యాత్ర ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు మండలంలో



వినోబా నగర్ లో కొవ్వొత్తుల ప్రదర్శన,బిల్డింగ్ అడ్డా, దేవులపల్లి యాకయ్య నగర్ లో ఏర్పాటు చేసిన సభలలో వారు మాట్లాడుతూ భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ గురు లు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే ఈ సమాజంలో అంతరాలు అసమానతలు పోవడానికి గల కారణాలపై అనేక అధ్యయనాలు నిర్వహిం చారు. ఈ క్రమంలోనే రష్యన్ సోషలిస్ట్ విప్లవం పట్ల ఆకర్షితులై లెనిన్ రచించిన అనేక విప్లవకర సిద్ధాంతాలను అధ్యయనం చేశారని ఈ సందర్భంలోనే స్వతంత్ర ఉద్యమాలతో కమ్యూనిస్టు భావాలను కూడా కలిపి అనేక పోరాటలు నిర్వహించారని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల మోచేతి నీళ్లు తాగి జైల్లో ఉండి బ్రిటిష్ వారిని క్షమాభిక్ష కోరిన దేశద్రోహి సావర్కర్ అని అటువంటి దేశ ద్రోహితో దేశం కోసం చిరునవ్వుతో ఉరికంబాలను ముద్దాడుతూ మరణించిన భగత్ సింగ్ ను ఆర్ఎస్ఎస్ బిజెపి లు పోల్చడం సిగ్గుమాలిన చర్యని అన్నారు. ఇటువంటి చర్యలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ భగత్ సింగ్ లౌకిక సందేశ యాత్రను నిర్వహిస్తున్నామని. ఈ సందర్భంగా దేశంలో ఉన్న ప్రజానీకానికి లౌకిక తత్వం పై ఉన్న గొప్పతనాన్ని చాటి చెబుతున్నామని అన్నారు. నాస్తికుడైన భగత్ సింగ్ సమాజ అంతరాల పట్ల కళ్ళున్న దేవుడు ఏం చేస్తున్నాడని ప్రశ్నించిన ఒక గొప్ప అభ్యుదయ వాది అని అన్నారు. భగత్ సింగ్ చరిత్రను వక్రీకరించడానికి అనేక కుట్రలు జరుగుతున్నాయని భగత్ సింగ్ ముమ్మాటికి ఒక విప్లవకారుడు, ఒక కమ్యూనిస్టు, ఒక పోరాట యోధుడని గుర్తు చేశారు. ఇల్లందు పట్టణంలో మార్చి 23 వ తారీఖున భగత్ సింగ్ యాత్ర ముగింపు సందర్భంగా కాగడలా ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ సందేశ్ యాత్రలో విప్లవకారులు అభ్యుదయ భావాలు కలవారు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సంధ్య, మరియా,వజ్జ సురేష్,వెంకటమ్మ,యకమ్మ,నాగరాజు, సత్యనారాయణ కోరి, సోమలక్ష్మి, సంతోష, సుజాత, నీలారాణి,బద్రు,పాషా,తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు పైనుండి కిందపడిన గీత కార్మికుడు

**తొలి సమయం దంతాలపల్లి మార్చి 21**



దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి చిర్ర శ్రీను అనే గీత కార్మికుడు. తీవ్ర గాయాలుకావటంతో హాస్పిటల్ కు తరలించారు.

## జనార్ధన్ కలిసిన ఇనాం జాతీయ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ జుబైర్ ప్రతినిధి బృందం



**తొలి సమయం వరంగల్ మార్చ్ 21**

వరంగల్. భారత జాతీయవాద ఉద్యమ జాతీయ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ జుబైర్, సంస్థకు చెందిన ఇతర సభ్యులతో కలిసి,వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్ బి. జనార్ధన్ ను కలిసి ఆయనకు పూల బొకే అందించి అభినందనలు తెలిపారు. ముహమ్మద్ జుబైర్ మాట్లాడుతూ, గతంలో బి. జనార్ధన్ గారు వరంగల్ నగరంలో వివిధ హోదాల్లో పనిచేశారని అన్నారు. ఇందులో ఆయన వరంగల్ అదనపు ఎస్పీగా మరియు వరంగల్ ఏసీపీగా పనిచేశారు అని తెలిపారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయనకు పదోన్నతి లభించి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో క్రైమ్ డీసీపీగా నియమితులయ్యారు. అని తెలిపారు ముఖ్యంగా వరంగల్ నగరంలోని యువకులకు గుట్కా, మద్యం, నల్లమందు, గంజాయి, మాదకద్రవ్యాలు వంటి వ్యసనపరుడైన పదార్థాలను వాడకుండా నిరోధించడానికి ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన డీసీపీ క్రైమ్ బి. జనార్ధన్‌ను కోరారు. బి. జనార్ధన్ క్రైమ్ డిప్యూటీ కమిషనర్ ముహమ్మద్ జుబైర్ మరియు అతని సంస్థకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గులాం సర్వర్ మునాభాయ్, అబ్రార్ అలీ, ముహమ్మద్ మాజిద్ ఫరీద్, సయ్యద్ అబిద్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రవిచంద్రకు రాష్ట్రపతి ముర్ము ఆహ్వానం

**తొలి సమయం వరంగల్ మార్చ్ 21**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు తదితర ఎంపీలతో కలిసి రాష్ట్రపతి భవన్ లో శుక్రవారం ఉదయం అల్పాహారం తీసుకున్నారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న సందర్భంగా ఆనవాయితీ ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభల సభ్యులను ఆహ్వానించి అల్పాహార విందునిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు సురేష్ రెడ్డి, దామోదర్ రావులతో పాటు రాష్ట్రపతి ముర్మును కలిశారు, అల్పాహారం,తేనీరు తీసుకున్నారు.

## హజ్ కమిటీ ఛైర్మన్ జనాభా హజరత్ ఖుస్రో పాషా ను కలిసిన శ్రీనివాస్ రావు

**తొలి సమయం వరంగల్ మార్చ్ 21**



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా, హజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు హజ్రత్ సయ్యద్ షా గులాం అఫ్జల్ బయాబానీ (ఖుస్రో పాషా)ని సభ్యులు, . శ్రీనివాస్ రావు ఆయన నివాసం దర్గా అఫ్జల్ బియబాని లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి హజ్రత్ ఖుస్రూ పాషాను శాలువాతో సత్కరించ్డం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ముహమ్మద్ అబూబకర్, నదీమ్, శాంతి కుమార్, రజనీకాంత్, కమ్రాహియా, తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

### ఇల్లందు మండలంలో ఏడు కేంద్రాల్లో

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**భద్రాద్రి కొత్త గూడెం జిల్లా.. తొలిసమయం, ఇల్లందు.మార్చి, 21.**



ఇల్లందు పట్టణం, మండలం నుంచి పరీక్ష రాయనున్న 1119 మంది విద్యార్థినీ విద్యార్థులు.. ఇల్లందు మండలంలో రొంపేడు, సుదిమల్ల ఐటిడిఏ ఉన్నత పాఠశాలలు, చల్ల సముద్రం ఉన్నత పాఠశాల... ఇల్లందు పట్టణంలో జేబీఎస్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్, మెయిన్ రోడ్ హై స్కూల్, సింగరేణి హై స్కూల్ లలో పరీక్ష కేంద్రాలు..

## తండ్రి మరణంలోను..కుమార్తెలకు "పరీక్ష "- కల్తీ రామయ్య గుంపులో విషాదం.

**తొలిసమయం, ఇల్లందు. మార్చి, 21.**



తండ్రి మరణించడంతో, పుట్టెడు దుఃఖంలోనూ ఆ చిన్నారులు పదవ తరగతి పరీక్షకు హాజరయ్యారు. తిలక్ నగర్ గ్రామపంచాయతీ,కల్తీ రామయ్య గుంపు కు చెందిన కరపాటి వీరస్వామి శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అయితే దుఃఖాన్ని దిగమింగుకొని వీరస్వామి కుమార్తెలు హర్షిత,హరిప్రియ శనివారం జరిగిన పదో తరగతి పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష అనంతరం తండ్రి కడచూపు కోసం కన్నీటితో ఇంటికి వెళ్లారు, ఈ దృశ్యం ఆ ఊరి ప్రజలను కలచివేసింది.

# ఇఫ్తార్ విందు..

**తొలి సమయం వరంగల్ మార్చ్ 21**

వరంగల్ జక్కులుద్ది లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు ఇంటర్ కళాశాల విద్యార్థులకు నిన్న సాయంత్రం తవకల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ముహమ్మద్ అబ్దుల్ జబ్బార్ మరియు ముహమ్మద్ మఖ్దూమ్ హౌస్ కాంట్రాక్టర్ పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. %వీ=జు×ూ% స్కూల్ కౌన్సిలర్ ముహమ్మద్ సర్వర్ మొహియుద్దీన్ ఘాజీ కోరిక మేరకు, విద్యార్థుల కోసం ప్రత్యేక రంజాన్ హలీమ్ ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా బక్షపతి పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఉపవాస విద్యార్థులకు హలీమ్ మరియు అన్ని రకాల పండ్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినందుకు ముహమ్మద్ అబ్దుల్ జబ్బార్ మరియు ముహమ్మద్ మఖ్దూమ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన రంజాన్ శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఈ సందర్భంగా ముహమ్మద్ అబ్దుల్ జబ్బార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఇఫ్తార్ విందును నిర్వహిస్తున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఆసక్తితో జక్లోది లో ఆరు ఎకరాల స్థలంలో కొత్త భవనాన్ని నిర్మాణం అయిందని ఆయన అన్నారు. గతంలో, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆటో నగర్ రోడ్డులోని అద్దె భవనంలో నడిచేది. అప్పటి నుండి, వారు ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందును నిర్వహిస్తున్నారు మరియు దేవుడు కోరుకుంటే, భవిష్యత్తులో కూడా దీన్ని కొనసాగిస్తా అన్నారు. ఈ సందర్భంగా ముహమ్మద్ మఖ్దూం మాట్లాడుతూ పాఠశాలలోని ఉపవాస విద్యార్థులతో కలిసి ఉపవాస దీక్ష విరమించడం చాలా



ఆనందంగా ఉందని అన్నారు. మరియు ఈ రోజుల్లో, ఇంటర్మీడియట్ మరియు ఎస్ఎస్సి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. బాగా చదువుకుని, ఉన్నత స్థానంలో విజయం సాధించి, మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మీ పాఠశాల మరియు కళాశాల పేరుకు గౌరవం తెస్తుంది. చివరగా, ముహమ్మద్ సర్వర్ మొహియుద్దీన్ ఘాజీ ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా, జిడబ్ల్యు ఎంసి మాజీ కో- ఆప్షన్ మెంబర్ ముహమ్మద్ చంద్ పాషా, స్మశాన వాటిక అధ్యక్షుడు చాక్రాస్ కుంట మీర్జా హసన్ అలీ బేగ్, ముహమ్మద్ దస్తగిర్, పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయులు, లెక్చరర్లు మరియు పాఠశాల సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన యువకులందరికి తగిన ప్రాధాన్యత కల్పిస్తాం

### పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

**తొలి సమయం రాయపర్తి మార్చి 21**

రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలి ఈ సందర్భంగా గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. బికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం యువత కీలకపాత్ర పోషించారని, సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని, పార్టీలో కష్టపడే వారికి సరైన గుర్తింపు ఉంటుందని,అందరూ కలిసికట్టుగా పనిచేసి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి నేరుగా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాల వారి విమర్శలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకపోవాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికలలో, యువతకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, మరికొద్ది రోజులలో అమలు చేయబోతున్న రాజీవ్ యువ శక్తి, పథకం అందుకు ప్రత్యేక నిదర్శనం



అని తెలిపారు. బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటీ రవీందర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్,మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మరియు మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మధ్య రాత్రి మట్టి దందా..

**తెల్లవారి ఆమట్టిని చూసి చూడనట్లు నిద్ర నటిస్తున్న అధికారులు**

**ఒక్కో ట్రాక్టర్ మట్టికు 1000/-**

**ఎన్ని చేతులకు మ్యా మ్యాలు ముడితే మాత్రం సమాన్యులకు అందని మట్టి ధర పై జనం శాపనార్థాలు**

**బిల్డర్స్ పై అధికారుల స్పష్టత పై పలు అనుమానాలు**

**రైల్వే ట్రాక్ సమీప భూముల్లోవిచ్చల విడిగా మట్టి తో నింపాశారు**

**గతం లో పడువలు, టైర్ల తో జనాన్ని దాటించిన వాగులు వంకలను అడ్డు అదుపు భయం లేకుండా మట్టి తో నింపేశారు**

**రేపు వర్షాలు, ఫ్లడ్స్ వస్తే పట్టణం పైకి నీరు వస్తుందనే భయం లో పట్టణ ప్రజలు**

**ప్రకృతి వనరులు బడా బాబులకేనా.**

**అధికారుల నియంత్రణపై పౌర సమాజం సర్వత్రా ఆసక్తి కరమైన చర్చోపచర్చలు**

**తొలి సమయం, మహబూబాబాద్ మర్చి 21:**

మట్టి మాఫియా రాత్రికి రాత్రి తోలుకుంటున్నారు, తెల్లవారే సరికి వేలాది ట్రాక్టర్లు ఎర్ర మట్టి తో బేతోలు కుంట సమీప వ్యవసాయ భూమిని నింపేశారు, అయితే తెల్లవారి అధికారులకు కనపడ్డా పట్టించు కొక పోవడం పై పలు అనుమానాలకు తావిస్తోంది ఎన్ హెచ్ 365 రోడ్ ఇరువైపులా ఉన్న వ్యవసాయ భూములను దాదాపుగా బేతోలు గుట్టల మట్టి తో గత ప్రభత్వం హయాంలో నింపేశారు, మళ్ళీ అది పునరావృత్తం అవుతోంది రాత్రి జేసీబీ లు గుట్టలను గుద్దేస్తున్నారు ఆ జేసీబీ గుద్దుల శబ్దాలకు జీవ వైవిద్యం గ్రామాల్లోకి, లేదా రోడ్ పైకి వస్తున్నాయి. కొన్ని చనిపోతున్నాయి. గత రెండు సంవత్సరాల క్రితం బేతోలు గ్రామం లోకి వచ్చిన పెంజరలు, మట్టి పాములను జనం చంపేశారు,అదంతా గత ప్రభుత్వ హయాం లో జరిగిన అక్రమ దందా వలన జరిగిన పర్యావరణ విద్వాంసం. అది మళ్ళీ ఊపు అందుకున్నది, ఆ భూములకు రెక్కలు వచ్చాయి కాని ప్రభుత్వ భూములు, గుట్టల మట్టిపై అధికారుల వ్యవహారం పై పలు అనుమానాలకు తావిస్తోంది, పట్టించుకోవలిసిన మైనింగ్, రెవిన్యూ, ఇరిగేషన్, పోలీస్ ఆర్టి ఓ, ఇన్ని శాఖలకు రాత్రి రాత్రి వేలాది ట్రాక్టర్ల తో బేతోలు చుట్టూ ఉన్న గుట్టలు మాయం అవుతున్నా కాని నిర్లక్ష్యం వహించడంతో అదే తతంగా మరలా ఊపు అందుకుంటోంది, మట్టి పై ప్రభుత్వానికి రావలిసిన ఆదాయాన్ని గండి కొడుతున్నారు అనే టాక్ నడుస్తోంది, ట్రాక్టర్లు జేసీబి ల వెనుక ప్రజా ప్రతినిధులు ఉంటారు అని ప్రత్యేక్షంగా కనపడే డ్రైవర్స్ జేసీబీ డ్రైవర్స్ ఉత్త బూచి మాత్రమే అనేది తెలుస్తోంది. దందా చేస్తున్నవారు, అన్ని వ్యవస్థను మేనేజ్ చేస్తున్నారు అనే





విమర్శలు వినపడుతున్నాయి. అక్రమ డబ్బులు సంపాదించి తిరిగి ప్రజా ప్రతినిధులుగా, వార్డ్ కౌన్సిలర్స్ గా గెలుస్తున్నారని, వీళ్ళే తిరిగి పచ్చదానం, పరిశుభ్రత, జీవ వైవిద్యం అంటూ డ్రామా కు తెరతీస్తున్నారని గుస గుసలు వినపడుతున్నాయి. తాళ్ల పూస పెల్లి పరిసరాల్లో ఉన్న ఫారెస్ట్ భూముల్లో ఫేక్ బావులు తవ్వి మట్టిని ఓం నారాయణ మామిడి తోటను నింపారు, పాత కలెక్టర్ ఆఫీస్ ఎదురుగ ఉన్న గుట్ట ను మాయం చేసారు, పక్కనే ఉన్న కుంట ను నింపేశారు. నిజాం చెరువు కట్ట కింద ఉన్న భూమిని గుట్టలన్ని కతం చేసి నింపేశారు బేతోలు గుట్టలు కతం చేసి కురవి నుండి మహబాద్ ఎన్ హెచ్ 365 రోడ్ ఇరువైపులా ఉన్న వ్యవసాయ భూములు నింపేశారు.జేసీబీ లు ట్రాక్టర్లు ఎవరివి,నెంబర్ ప్లేట్స్ పై నంబర్ లు ఫేక్ వా వర్జినల్ వా ఎవరి పేరున రిజిస్ట్రేషన్ లు ఉన్నాయి, వెహికిల్స్ ఏ పర్పస్ తో కొన్నారు, దందా వెనుక మున్సిపాలిటీ కౌన్సిలర్స్ ఉన్నారా! అనే కోణం లో అధికారులు ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

**"గత ప్రభుత్వం లో వ్యవసాయ భూములు వెంచుర్ లుగా మారాయి, మానుకోట చుట్టూ సుమారు 7కిలోమీటర్ల దూరం వరకు పంట పొలాలు డోజెర్స్, జేసీబీ, ట్రాక్టర్ ఇత్యాది సరళ యంత్రాల ఉపయోగం తో గుట్టలు ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములను ఓపెన్ కాస్ట్ చేసారు, విచ్చల విడిగా మట్టిని వండలాది వ్యవసాయ భూమి ఎకరాల్లో చదును చేసారు. ఫలితంగా, మానుకోట చుట్టూ ముక్యంగా అందమైన బేతోలు ఎర్ర గుట్టలు కతం పట్టించారు, గుట్టల్లో ఉన్న జీవ వైవిద్యం వినాశనానికి గురి అయ్యింది, ఆ గుట్టల ఎర్ర మట్టి తో బేతోలు చుట్టూ ఉన్న చెరువులు ఎన్ హెచ్ 365 ఫ్రంట్ లైన్ వ్యవసాయ భూముల్లో నింపారు ఆకాశాన్ని అంటుకున్న ఆ గుట్టలు సర్వనాశనం అయ్యాయి ఇదంతా బడా బాబులకు వ్యవస్తికృత నేరంగా శరా మామూలు అయ్యింది. అయితే అప్పటి బిఆర్ ఎస్ ప్రభుత్వం ఆడింది ఆట పాడింది పాటగా నడిచింది అనే అపవాదు మూట గట్టుకుందిఅధికారుల కనుసన్నల్లో పర్యావరణం కతం పై పలు అనుమానాలు తావిస్తోంది"**

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101